నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

1

వేతనాలు సకాలంలో అందట్లే : జుడాల సమ్మె

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



జీజీహెచ్ ఎదుట బైటాయించిన జూడాలు

జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సోమవారం నుంచి జూనియర్ డాక్టర్లు నిరవధిక సమ్మె చేపట్టారు. అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తమకు రావాల్సిన నెలసరి వేతనాలు సకాలంలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ఎంతోమంది పేదరోగులకు వైద్యం అందించే తమ పైననే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం సరైనది కాదు అని అన్నారు. గ్రీన్ ఛానల్-స్టైపెండ్‌ల క్రమబద్ధీకరణపై జీ ఓ విడుదల చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో తగిన భద్రత, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, రవాణా కల్పించాలని తదితర డిమాండ్‌లు పరిష్కరించే వరకూ

సహజ వనరులు ప్రయివేటుకు కట్టబెట్టొద్దు

- బొగ్గు గనుల ప్రయివేటీకరణ మానుకోని సింగరేణికి గనులను కేటాయించాలి
- సీపీఐ(ఎం) అఖిల భారత నాయకులు బి.వెంకట్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న వెంకట్

వివరాలు మెయిన్‌లో..

బొగ్గు గనుల ప్రైవేటీకరణను మానుకొని సింగరేణికి గనులను కేటాయించాలని సిపిఐ(ఎం) అఖిల భారత నాయకులు బి వెంకట్ డిమాండ్ చేశారు. పార్టీ అఖిల భారత కమిటీ నాయకులు బి వెంకట్ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా నగరంలో పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు.



ధర్నా చౌక్ వద్ద నినాదాలు చేస్తున్న ఆశాలు, సీఐటీయూ నాయకులు

సీఐటీయూ ఆధ్వర్యంలో

కదం తొక్కిన ఆశాలు

- పరీక్ష విధానం రద్దు చేయాలంటూ ధర్నా
- లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక
- పారితోషికానికి సంబంధం లేని బీసీజీ సర్వే నిలిపివేయాలి
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- ధర్నా చౌక్‌లో ధర్నా.. అనంతరం కలెక్టరేట్‌లో వినతి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆశాలు కదం తొక్కారు. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పరీక్షల విధానం రద్దు చేయాలని, పారితోషికానికి సంబంధం లేని బీసీజీ సర్వే చేయించొద్దని తదితర 24 డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో పోరు బాట పట్టారు. నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్‌లో సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆశాలు ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకొని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపరీక్ష పెట్టాలని ప్రయత్నం చేస్తే ఆశ కార్యకర్తలు తిరగబడి ఆ ప్రయత్నాన్ని రద్దు చేసినట్టు గుర్తుచేశారు. 'నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఆశా కార్యకర్తలకు ప్రవేశ పరీక్ష పెట్టాలని ప్రయత్నిస్తుంది. దీనితోపాటు రాష్ట్రంలో ఎక్కడలేనివిధంగా జిల్లాలో ప్రయోగాత్మకంగా బీసీజీ సర్వే పేరుతో కొత్త సంస్కరణ తీసుకువస్తున్నారు. రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ కొత్త సంస్కరణలు తీసుకువస్తు ఎగ్జామ్ విధానాన్ని, బీసీజీ సర్వే విధానాన్ని అమలు చేయాలని ఆశా కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఆశా కార్యకర్తలు గత 19 సంవత్సరాలుగా గ్రామాల్లో బస్తీల్లో బీపీ, షుగర్, థైరాయిడ్ మాతా శిశు సంరక్షణ, కరోనా వంటి విపత్కర అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ప్రజలకు ముందుండి పనిచేస్తున్నారు. నేషనల్ హెల్త్ ఆర్గనైజేషన్ వీరిని హెల్త్ గ్లోబల్ లీడర్‌గా గుర్తించారు. అలాంటి స్కిల్ ఆశా కార్యకర్తలకు మళ్లీ నూతన ప్రవేశ పరీక్ష విధానాన్ని తీసుకురావడం శోచనీయం. ఈ ప్రవేశ పరీక్ష పెట్టడం వల్ల ఆశా కార్యకర్తల్లో భయాందోళనలు ప్రారంభం అయ్యాయి. ఉద్యోగాలు తొలగించే విధంగా ఈ పద్ధతి తీసుకువచ్చినట్టు అనిపిస్తుంది. ఈ ఎగ్జామ్ వల్ల వీరికి ప్రమోషన్స్ గాని ఏఎన్ఎం వెయిట్ గాని ఇచ్చే పరిస్థితి లేదు. అలాంటి విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. బీసీజీ సర్వే చేయాలని సర్క్యులర్ వచ్చింది. ఈ బీసీజి సర్వేకు ఒక రూపాయి కూడా పారితోషికం ఇవ్వడం లేదు. అదనంగా జిరాక్స్ ఖర్చులు కూడా ఆశా కార్యకర్తలు భరించేలా చూస్తున్నారు కాబట్టి వారితోషికం లేని బీసీజి సర్వే ను నిలిపివేయాలని' డిమాండ్ చేశారు. 'గతంలో జిల్లాలో ఎస్పి టెస్టులను ఉచితంగా చేయించారని, ఇప్పుడు బీసీజీ సర్వేను కూడా ఉచితంగా చేయించాలని ప్రయత్నాలు జరుగుతుంన్నాయి. కానీ తెలంగాణ ఆశా వర్కర్స్ ఈ సర్వే చేయడానికి ఒప్పుకోవడం లేదు కాబట్టి ఈ పద్ధతిని వెంటనే వెనక్కి తీసుకోవాలని' డిమాండ్ చేశారు.

గత ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ప్రతినెల రెండో తేదీన జీతాలు ఇచ్చేదని, ప్రస్తుత ప్రభుత్వం రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇవ్వడం, నెలలో 15 నుంచి 20 తారీకు లోపు జీతాలు ఇస్తుందని, దీనివల్ల ఆశా కార్యకర్తలకు ఆర్థిక సమస్యలు వస్తున్నాయి కాబట్టి ప్రతినెల రెండవ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయం చేస్తామని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

గత సమ్మె సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీ మేరకు 'ప్రమాద బీమా సౌకర్యం 50 లక్షల రూపాయలు, మట్టి ఖర్చులు 50,000 ఇవ్వాలని వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం 5 లక్షలు ఇవ్వాలి. ఇస్తున్న పారితోషకంలో సగము పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి. ఆశా కార్యకర్తలకు యూనిఫార్మ్, రిజిస్టర్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నది కాబట్టి వాటిని వెంటనే ప్రింట్ చేసి ఇవ్వాలి. మాత శిశు హాస్పిటల్ లో ఆశా కార్యకర్తల రెస్ట్ రూమ్ వినియోగంలోకి తీసుకురావాలి. పెండింగ్‌లో ఉన్న పెరిగిన జీతం ఏరియాస్, లెప్రసి బిల్లులు, ఎగ్జామ్ డ్యూటీ బిల్లును, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు, పల్స్ పోలియో బిల్లులు వెంటనే ఇవ్వాలి. ఏఎన్‌సీ టార్గెట్‌ను తగ్గించాలి. ఏఎన్సి కోసం వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని' డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక జిల్లా ఉపాధ్యక్షులు సుకన్య స్వప్న, దివ్య, విజయ, లలిత, సలీమా, రేణుక రేవతి, చంద్రకళ లలితా లతా ఇతరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు

బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించాలి

- సీఐటీయూ కామారెడ్డి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-కామారెడ్డి

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవేతనం, గుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ కామారెడ్డి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పదివేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్యములకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతూ అప్పుల పాలవుతున్నట్టు తెలిపారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వాపోయారు. పాఠశాలలు పున ప్రారంభమైయ్యాయని, గతంలో చేసిన వాటికే బిల్లులు రాలేదు పైగా రాగిజావ పోయాలని, బిల్లులు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారన్నారు. బిల్లులు విడుదల చేయకుండా వంట ఎలా చేయాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలన్నారు. పెరిగిన వేతనం కొన్ని జిల్లాల్లో, కొన్ని మండలాల్లో మాత్రమే ఇచ్చారని, అది కూడా నెలనెలా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంటుతున్న పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచడం లేదని, కార్మికులకు జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా ఏండ్ల తరబడి పెండింగ్లో ఉండడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత బిల్లులు ఇవ్వడానికే సరిపోవడం లేదని, మెనూ చార్జీలు పెంచాలని, కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేసి కార్మికులకు వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలన్నారు. వారానికి మూడు గుడ్లు పెట్టాలని, రాగిజావ పోయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. గుడ్లకు కేటాయించిన బడ్జెట్ రెండు గుడ్లకే సరిపోదనీ, మూడు గుడ్లు ఎలా పెట్టాలన్నారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి లేదా అంగన్వాడీ సెంటర్స్ ఇచ్చిన విధంగా ప్రభుత్వమే సప్లై చేయాలన్నారు. రాగిజావ ఖర్చులకు డబ్బులు అదనంగా ఇవ్వాలని, కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సైతం 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్, మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షుడు కృష్ణ గౌడ్, కార్యదర్శి వెంకటేష్, సోమలింగం, పరుశరములు, లావణ్య, నాగరాజు, లక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలోకి కొత్తనీరు

- కందకుర్తి త్రివేణి సంగమం వద్ద కొత్తనీరు ప్రవేశం

నవతెలంగాణ-రెంజల్

నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గోదావరి త్రివేణి సంగమంలో ఇటీవల కురిసిన వర్షాలకు కొత్తనీరు ప్రవహిస్తోంది. గోదావరి, మంజీరా నదులలో కొద్దికొద్దిగా నీరు వస్తుంది. ఎడారిగా మారిన కందకుర్తి గోదావరి ఇసుక దిబ్బల గుండా సన్నని పాయగా నీరు ప్రవహిస్తోంది. గోదావరిలో నీరు వస్తుండడంతో కందకుర్తి గాట్లు వద్ద భక్తులకు సౌకర్యంగా మారింది. గత వారం పది రోజుల కిందట ఎడారిగా మారిన గోదావరిలోకి నీరు రావడంతా భక్తులు ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్నారు.



కందకుర్తి వద్ద గోదావరిలోకి వస్తున్న నీరు

నిజాంసాగర్ కాలువలకు మరమ్మతు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-నిజంసాగర్



నిజాంసాగర్ నీటిని విడుదల చేయగా ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూటర్ కాలువలకు నీరు చేరే క్రమంలో కాలువలకు మరమ్మ తులు చేపట్టకపోవ డంతో 'ఇండ్లలోకి చేరిన నిజాంసాగర్ నీరు' శీర్షికతో సోమవారం నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించి కాలువను మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా జనవనరుల శాఖ ఏఈఈ శివ మాట్లాడుతూ.. పరిమితికి మించి నీటిని విడుదల చేయబోమని డిస్ట్రిబ్యూటర్ల కాలువల గేట్ల దగ్గర సిబ్బందిని ఉంచుతామని ఆయన తెలిపారు. సిబ్బంది లేనప్పుడు ఎవరైనా అక్రమంగా పరిమితికి మించి నీళ్లను వదిలినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రతి ఆయకట్టు పంట వరకు నీరు అందిస్తామని రైతులెవరు కూడా నీటిని అక్రమంగా వదలకూడదని తెలిపారు. ప్రాజెక్టులో నీటిమట్టం తక్కువ ఉన్నందున పొదుపుగా వాడుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

తాగునీరు రావట్లే

- గోపాల్‌పేట్‌లో ఖాళీ బిందెలతో కాలనీవాసుల నిరసన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



ఖాళీ బిందెలతో నిరసన చేపడుతున్న గ్రామస్తులు

నాగిరెడ్డిపేట్ మండలం లోని గోపాల్‌పేట గ్రామంలో గల సుభాష్ చంద్రబోస్ కాలనీలో గత నాలుగైదు రోజులుగా తాగునీరు రావడం లేదని సోమవారం రోజు కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందిం చిన సంబంధిత శాఖ అధికారులు తాత్కాలికంగా ట్యాకర్లతో నీటిని సప్లయ్ చేశారు. నీటి సమస్య రాకుండా చూస్తామని కాలనీ వాసులకు గోపాల్పేట్ పంచాయతీ కార్యదర్శి కిష్టయ్య, నాగిరెడ్డిపేట్ పంచాయతీ కార్యదర్శి కార్తీక్ పేర్కొన్నారు.

ప్రజావాణిలో నూతన ఒరవడి

- కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్‌లకు నేరుగా ఫిర్యాదులు అందేలా కలెక్టర్ చర్యలు
- తక్షణమే పరిష్కరించే వీలుంది : కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి



దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్.. వీడియో కాన్ఫరెన్స్‌లో బాధితుడి సమస్య వింటున్న సదరు మండల ఎమ్మార్వో

ప్రజావాణిలో వివిధ మండలాలల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా మండల అధికారులు, డివిజనల్ అధికారుల నుండి వీడియో కాన్ఫరెన్స్(దృశ్య మాధ్యమం) ద్వారా తక్షణ పరిష్కారాన్ని మార్గం సుగమం చేస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్‌కు నేరుగా వినతులు అందిస్తే తమ సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో కలెక్టరేట్ కిటకిట లాడింది. మొదటిసారిగా ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని నెంబరు ఇచ్చిన మీదటే ఫిర్యాదీదారులు తమ వినతులను కలెక్టర్‌కు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ 105 వినతులను స్వీకరించారు. ప్రధానంగా విద్యవైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాంధు , మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి.


ఫిర్యాదిదారు మళ్లీ రాకుండా పరిష్కారం చూపాలి

ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ పరిష్కరించ వలసినదిగా ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వినతులను దృశ్య మాధ్యమం (వీడియో కాన్ఫరెన్స్) ద్వారా సదరు ఫిర్యాదీదారుని సమస్యను వివరిస్తూ పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒకసారి సమస్య పరిష్కార నిమిత్తం వచ్చిన ఫిర్యాదీదారుడు మళ్లీ రాకూడని విధంగా పరిష్కారము లేదా సహేతుక కారణం తెలపాలన్నారు.

ప్రజావాణిలో 4300 వినతులు పెండింగ్

ఈ సందర్భంగా కలెక్టర్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణిలో ఇప్పటి వరకు 4,300 వినతులు పెండింగులో ఉన్నాయని, అందులో కొన్ని పరిష్కరించినా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయకపోవడం వల్ల పెండింగ్ కనిపిస్తున్నాయని అన్నారు. అందరు అధికారులకు లాగిన్, పాస్వర్డ్‌లు అందించామని, ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాదీదారునికి తెలపాలన్నారు. ఫిర్యాదులపై నేటి నుండి ప్రత్యేక దృష్టిపెట్టి మండల స్థాయి తహసీల్దార్లు రోజు 25 నుండి 30, ఆర్డీఓలు రోజు వంద చొప్పున ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. మిషన్ భగీరథ నీటి కుళాయిల సర్వే సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణి ప్రారంభానికి ముందు ఉదయం ఆర్డీఓ లు, తహసీల్దార్లతో ప్రజావాణి అర్థవంతంగా నిర్వహించుటపై కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. నేటి ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 68, ఉపాధి కల్పన శాఖకు 2, డీఆర్డీఓ 6, మున్సిపల్ 2, ఎడి సర్వే 2, బి.సి.వెల్ఫేర్ 2, విద్యుత్తు 10 అగ్రికల్చర్ 2, ఎడ్యుకేషన్ 3, ఫారెస్ట్ 2, సివిల్ సప్లై 3, డిఎం సివిల్ సప్లై 1, డిఎంహెచ్ఓ, 1, డిపిఓ 1 ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 105 వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన తహసీల్దార్‌లు

ఉద్యమాలపై పోలీస్ ఉక్కుపాదం : సీఐటీయూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నూర్జహాన్ ఇంటి వద్ద పోలీసులు

ప్రజాఉద్యమాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ విమర్శించారు. హక్కు కోసం, డిమాండ్‌ల సాధన కోసం శాంతియుతంగా నిరసన చేపట్టే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాసే విధంగా నిజామాబాద్ పోలీసుల చర్యలున్నాయని అన్నారు. ఆశాల డిమాండ్‌ల సాధనపై కలెక్టరేట్ ఎదుట శాంతియుత నిరసనకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నిరసన తెలిపేందుకు సిద్ధమవుతుంటే అక్కడ చేయొద్దని, ధర్నాచౌక్‌లోనే చేయాలంటూ పోలీసులు ఇంటికి వచ్చి నోటీసు అందించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇతర జిల్లాలో ఎక్కడా ఇలా లేదని, కానీ నిజామాబాద్‌లో మాత్రమే పోలీసులు ఇలాంటి చర్యలు ఎందుకు చేపడుతున్నారో తెలపాలని డిమాండ్ చేశారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో 56.25 శాతం ఉత్తీర్ణత

- బాలికలదే పైచేయి : జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

2023-24 విద్యా సంవత్సరానికి గాను గత మే నెలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. కాగా 56.25 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. మొదటి సంవత్సరం జనరల్ లో మొత్తం 10,270 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 5,997 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 58.39% పాస్ అయ్యారు. అలాగే రెండవ సంవత్సరంలో జనరల్ లో మొత్తం 6,074 మంది హాజరుకాగా 3,287 మంది పాసై 54.11% ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఒకేషనల్ లో మొదటి సంవత్సరం మొత్తం 1,159 మంది విద్యార్థులు హాజరుకాగా 562 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 48.49 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండవ సంవత్సరంలో 978 మంది విద్యార్థులు హాజరు కాక 441 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 45.09% ఉత్తీర్ణత సాధించారు. కాగా మొదటి సంవత్సరం జనరల్ లో బాలురు 5,232 మంది హాజరు కాగా 2,622 మంది ఉత్తీర్ణులై 50.11% ఉత్తీర్ణత సాధించారు. అలాగే బాలికలు5,038 మంది హాజరు కాగా 3,375 మంది పాసై 66.99% ఉత్తీర్ణత సాధించారు. బాలికలు పై చేయి సాధించినట్టు తెలిపారు.

యూనివర్సిటీలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ద్వారా ఏర్పడిన ఖాళీలను ప్రస్తుత డీఎస్సీలో జత చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనివర్సిటీ లోని గ్రంథాలయ ఆవరణలో సోమవారం అభ్యర్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హోరెత్తించారు. ఈ మేరకు పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో ఏర్పడిన ఖాళీలను ఈ డీఎస్సీకి జత చేసి మెగా డీఎస్సీని ప్రకటించడంతో పాటు డీఎస్సీ పరీక్షలను వాయిదా వేసి ప్రిపరేషన్‌కు 2 నెలల సమయం కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం బీఈడీ, డిఈడి పూర్తి చేసుకుంటున్న అభ్యర్థులకు సైతం డీఎస్సీ రాసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శ్రీను నాయక్, డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

అజ్మీరా రాంజీ మృతి పట్ల సంతాపం


నివాళులర్పిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాంజీ అకాల మరణం చెందడం పట్ల టీఎన్జీఓల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అజ్మీరా రాంజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అజ్మీరా రాంజీ అందించిన సేవలను కొనియాడారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన రైతు బంధు నిధుల దుర్వినియోగంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపి వ్యవసాయేతర భూములైన రియల్ ఎస్టేట్, ఫామ్ హౌస్‌లకు, గుట్టలు, ప్రభుత్వ భూములకు ఇచ్చినట్లు తేలితే ఆ నిధులను రికవరీ చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ-బీఎల్పీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం, విద్యుత్ సరఫరా కొనుగోళ్లపై రాష్ట్ర కమిషన్లు వేసినట్లే రైతు బంధు నిధుల దుర్వినియోగంపై కూడా ఒక విచారణ చేయించాలని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 22 వేల కోట్ల రూపాయలు వివిధ రంగాలకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సినీ రంగానికి చెందిన సినిమా స్టూడియోలకు, ఐఏఎస్, ఐపీఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మంత్రులు, ఎంపీలకు రైతు బంధు ఇవ్వడం ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు మీడియా సాధనాల్లో వార్తా కథనాలు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి ప్రజల సొమ్మును దోచుకున్న పెట్టుబడిదార్లపై దోచిపెట్టిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిన వారి నుండి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన చట్టబద్ధమైన ఆర్థిక దోపిడిని కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తే భవిష్యత్తు పరిణామాలకు సిద్ధపడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఈ రోడ్డు మరమ్మతులు ఎప్పుడో?

- కోతకు గురైన పట్టించుకునే నాథుడే లేడు
- కన్నెత్తి చూడని అధికారులు


గుంతలమయంగా మారిన రోడ్డు

నవతెలంగాణ-భీంగల్‌రూరల్

మండలంలోని భీంగల్ నుండి మోర్తాడ్ వెళ్లే మార్గం జాగిర్యాల గ్రామంలో గతేడాది జూన్ మాసంలో భారీ వర్షం కురియడంతో రోడ్డు కోతకు గురైంది. భీంగల్ నుండి మోర్తాడ్ వెళ్లే మార్గంలో వేల్పూర్ రోడ్డు కనెక్టింగ్ వద్ద రోడ్డు కోతకు గురియింది. భీంగల్ నుండి నిత్యం ఎన్నో వాహనాలు మోర్తాడ్‌కు వెళ్తాయి. రాత్రి పగలు అని తేడా లేకుండా ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. కావున ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. మళ్లీ వర్షాకాలం మొదలవుతుంది కాబట్టి ఇబ్బందులు తప్పవని ప్రయాణికులు అంటున్నారు. ఎలక్షన్ల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన రోడ్డు పనులను ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అర్గుల్ రాజారాం విగ్రహానికి నివాళి


నివాళ్లులర్పిస్తున్న బిజెపి నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రముఖ సోషలిస్టు నాయకులు అర్గుల్ రాజారాం 100వ జయంతిని సోమవారం నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న రాజారాం విగ్రహానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఎండల లక్ష్మీనారాయణ పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మొట్టమొదటి సోషలిస్టు ఎమ్మెల్యేగా నియోజకవర్గ నుండి గెలవడం ఆ తర్వాత 1962లో బాల్కొండ నుండి అత్యధిక మెజార్టీతో ఎన్నిక కావడం 1967లో బాల్కొండ నుండి ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా నియామకం కావడం అంటే అర్గుల్ రాజారాం మిగతా పార్టీల నాయకులతో ఎంత స్నేహభావంతో ఉండేవారో దీనిబట్టి తెలుస్తుందన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 1969లో రాజమండ్రి జైలులో కూడా తన జీవితాన్ని గడిపారని. బీసీల ఉన్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంత్రి కూడా అయ్యారని అన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాలకే ఆదర్శప్రాయుడని, వివిధ పార్టీల నాయకులు సైతం అర్గుల్ రాజారాంను ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రుయ్యాడి రాజేశ్వర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దమాంకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినిలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు వనజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనతోపాటు ఆటలు తదితర కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడి గోపిరెడ్డి, ఉపాధ్యాయురాలు కవిత, గీత, రచన, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌వద్ద ధర్నాలు.. వినతులు

- ప్రజావాణికి 164 ఫిర్యాదులు.. మెగా డిఎస్సీని ప్రకటించాలని విద్యార్థిసంఘాల వినతి
- కార్మికుల సమస్యలపై ఐఎఫ్‌టీయూ ధర్నా
- ఎస్సీ స్టడీ సర్కిల్‌లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలన్న పీడీఎస్‌యూ



కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 164 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, డీఆర్డీఓ సాయాగౌడ్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో జీపి, మున్సిపాల్, బివోసి, హమాలి, కేజీబీవీ, బీడీ కార్మికులతో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు బి.భూమన్న మాట్లాడుతూ.. జిల్లాలోని జీపీ, మున్సిపాలిటీ, హమాలి, బిటసి, కేజీబీవీ, బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కనీస వేతనాలు రూ.26వేల జీఓ అమలు చేయాలని, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, కార్మికుల సంక్షేమ నిధి బోర్డు ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలను గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. బీడీ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న 4వేల రూపాయల ఆంక్షలు లేని జీవన భృతి బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులతో రాష్ట్ర దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు బి సూర్య శివాజీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయబోమని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు రాజీనామా చేసిన బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 10వేలు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ధర్నాలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కాజా మొయినుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం శివకుమార్, జేపీ గంగాధర్, వి పద్మ, ఎస్.కె అబ్దుల్ జిల్లా కోశాధికారి డిపోశెట్టి, ఏం సుప్రియ, రాజు,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సిని ప్రకటించాలి

మెగా డీఎస్‌సిని ప్రకటించాలని, గ్రూప్ -2 , గ్రూప్ - 3 పోస్టులను పెంచాలని పోటీ పరీక్షల విద్యార్థుల డిమాండ్ చేశారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు, విద్యార్థి సంఘాల నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా బీవీఎం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ బట్టు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. అందులో భాగంగానే మెగా డిఎస్‌సినీ ప్రకటించి, పరీక్షను సెప్టెంబరులో నిర్వహించాలని, టీచర్ల బదిలీలు ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలను డిఎస్‌సితోనే భర్తి చేయాలని అన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులను పెంచాలని, కొత్తగా టెట్ ఉత్తీర్ణత సాధించిన వారికి డిఎస్‌సి పరీక్ష రాయడానికి అవకాశం కల్పిస్తూ... 3నెలల నిర్ణీత సమయాన్ని కేటాయించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, ఉద్యోగ ఆశావహులు శంకర్, లక్ష్మణ్, ప్రవీణ్, నర్సయ్య, స్పందన, రుక్మిణి, కృష్ణవేణి, రాధిక, చంద్రభాగ్య, స్వరూపరాణి, విమల, మమత, వీణా, లత, కల్పన, జ్యోతి, మహాలక్ష్మి, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతనాలు సక్రమంగా చెల్లించటం లేదు

ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించటం వల్లే కార్మికుల వేతనాలు సక్రమంగా చెల్లించటం లేదని సిపిఎం నాయకులు విమర్శించారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు ప్రజావాణింలో భాగంగా లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికులలో కలిసి నాలుగు నెలల పెండింగ్ బకాయిలను కాంట్రాక్టర్ చెల్లించడంలేదని, రెండు సంవత్సరాలుగా ఏ నెలకు ఆ నెల వేతనాలను చెల్లించటంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. సకాలంలో పీఎఫ్, ఈఎస్ఐ కట్టనప్పటికీ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోక పోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. వేతనాలను అడిగితే సంవత్సరం కాలంగా తమకు బిల్లులు రాలేదని, అందువల్ల బిల్లులు వచ్చేవరకు వేతనాలను చెల్లించలేమని తెగేసి చెప్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించటానికి కార్మికుల వేతనాలకు సంబంధం లేనప్పటికీ అధికారులు పనులను వెళ్లదీసుకోవటానికి చూస్తున్నారు.. తప్ప కార్మికులను పట్టించుకోవటం లేదని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవ్వడంతోపాటు ఇతర ఖర్చులకు పిల్లల స్కూల్ ఫీజులకు డబ్బులు లేక కార్మికులు అప్పుల పాలవుతున్నారని వారన్నారు. అందువల్ల కలెక్టర్ జోక్యం చేసుకొని ఇరిగేషన్ అధికారుల ద్వారా కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించే విధంగా కనీస వేతనాల చట్టాన్ని అనుసరించి కార్మికులకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యూనియన్ అధ్యక్షులు ఏ రమేష్ బాబు, యూనియన్ ఉపాధ్యక్షులు గణేష్, కార్తీక్, నాయకులు సందీప్, ప్రవీణ్, బుచ్చన్న, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ స్టడీ సర్కిల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

సాంఘిక సంక్షేమ శాఖలో ఎస్సీ స్టడీ సర్కిల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలని పిడిఎస్‌యూ నాయకులు కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్సి స్టడీ సర్కిల్లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి నిధులను రికవరీ చేయాలని పిడిఎస్‌యూ నిజామాబాద్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్ కుమార్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. ఎస్సీ సంక్షేమశాఖ ఎస్సీ స్టడీ సర్కిల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని పిడిఎస్‌యూ 10-6- 2024న ప్రజావాణిలో ఫిర్యాదు చేశామన్నారు. ఆరోపణ చేసిన జిఎస్డిడీవో శశికళనే విచారణ అధికారిగా ఉంచడం దారుణమన్నారు. ఇప్పటికే జిఎస్డిడీవో శశికళపై అనేక ఆర్థిక ఆరోపణలు ఉన్నాయన్నారు. సాంఘిక సంక్షేమ శాఖను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రభుత్వ నిధులను సంక్షేమ హాస్టల్ నిధులను స్వాహా చేస్తుందని బలమైన ఆరోపణలు ఉన్నాయన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా 11మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించి లక్షల రూపాయలు చేతులు మారాయన్నారు. తన కుటుంబ సభ్యుల పేరు మీద కారుకొని దాన్ని అద్దెకు పెట్టి సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగి అశ్విని కుమార్‌ను డ్రైవర్‌గా నియమించుకున్నారన్నారు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండానే మరో నాలుగు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను 14 నెలల నుండి వేతనాలు ఇవ్వకుండా పని చేయించుకున్నారని తెలిపారు. 4వ తరగతి సిబ్బందిని ఇంటి పనికి కేటాయిస్తూ వాళ్ళని అనేక ఇబ్బందులు గురిచేస్తున్నా రన్నారు వసూళ్లకు పాల్పడుతున్న, తనకు కావాల్సినవారికి ఇన్చార్జి బాధ్యతలు ఇస్తూ అవినీతికి పాల్పడుతూన్నా రన్నారు. ఇప్పటికైనా జిఎస్డిఓ శశికళ హెచ్‌డబ్ల్యూఓ మారుతిపై సమగ్ర విచారణ కొరకు పై స్థాయి అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. తద్వారా నిజానిజాలు బయటకు వస్తాయని, దుర్వినియోగమైన నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నగర అధ్యక్షులు అశూర్ పాల్గొన్నారు.

నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకే ఇవ్వాలి

- విద్యార్థి సంఘాలు


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నీట్ లీకేజీ పైన బాధ్యత వహించి ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఎస్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏబీపీఎస్‌యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం, పిడి ఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఎంబీబీఎస్, ఇతర వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన నీట్-యూజీ ఎంట్రన్స్‌లో అవకతవ కలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి దేశవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న అనుమానాలకు ప్రధాని మోదీ స్పందించక స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బిహార్ లో రూ.30 లక్షలకు నీట్ ప్రశ్నపత్రాలు విక్రయించారని, ఈ వ్యవహారంలో అరెస్టులు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నప్పటికీ కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మ కు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని మండి పడ్డారు. నీట్ పరీక్షలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందో స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. ఒకే సెంటర్ నుంచి పరీక్ష రాసిన 8 మంది విద్యార్థులకు 720 మార్కులు రావడం చూస్తే బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనపడుతుందన్నారు. ఫలితాలను 10రోజులు ముందుకు జరిపి సరిగ్గా ఎన్నికల ఫలితాల రోజే ప్రకటించడం కూడా అనేక సందేహాలకు తావిచ్చిందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్రప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులు సమాధానం సమాధానం చెప్పాలన్నారు. నీట్ నిర్వహణలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాంను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని అన్నారు. కోచింగ్ సెంటర్ల పేరుతో, కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీ కి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి నీట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థులకు,దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్, పిడిఎస్యు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, ఎంపిఎస్యు జిల్లా కార్యదర్శి అనిల్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, నాయకులు సందీప్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు అషర్, అనిల్ పాల్గొన్నారు.

పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి

- మాస్‌లైన్ రాష్ట నాయకులు

పి.రామకృష్ణ డిమాండ్



నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని తూంపల్లి, సిరికొండ, గడ్కోల్, మైలారం గ్రామాల్లోని పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఎఫ్ఆర్ఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని సిరికొండ, మైలారం, గడ్కుల్, తూంపల్లి గ్రామాల్లో నిరుపేదలు 50 ఏళ్లుగా భూములు సాగుచేస్తుంటే పట్టాలు ఇవ్వడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. ఎన్నికల్లో పేదల సంక్షేమంపై హామీలు ఇచ్చిన నేతలు తరవాత విస్మరిస్తున్నారని తెలిపారు. భూముల్లో విత్తనాలు వేయకుండా ఫారెస్ట్ అధికారులు అడ్డుపడడం సబాబు కాదని అన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం..మూడు తరాల క్రైటీరియా తీసుకున్న కూడా వీళ్ల అర్హులు అవుతారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకొని పేదలకు పట్టాలు ఇవ్వాలని, వారికి రైతుబంధు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఏమాత్రం పట్టనట్టుగా చోద్యం చూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు ఆర్.దామోదర్, సాయిరెడ్డి, బాబన్న, మండల నాయకులు లింబాద్రి, కిశోర్, రమేష్, కిషోర్, బాల్ రెడ్డి, ఎర్రన్న, సాయిలు, శ్రీకాంత్, శ్రీనివాస్, బాల్ రాజ్, జిల్లా అధ్యక్షులు ఆనిస్, మండల నాయకులు ఆశిష్, సర్పంచ్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఏడాదికి ఒకసారి కనిపించే ఆరుద్ర పురుగులు

- రైతు నేస్తాలుగా వీటికి పేరు
- రసాయనిక ఎరువుల వల్ల
- అంతరించిపోతున్న ఆరుద్ర



నవతెలంగాణ-పెర్కిట్ల

వర్షాకాలం వచ్చిందంటే చాలు రైతులు తమ పంట పొలాలను దున్నటం మొదలుపెడతారు. అప్పుడే ఎర్రని ఆరుద్ర పురుగులు కుప్ప పోసిన కుంకుమ ముద్దల్లా, పంటపొలాల్లో చేరడం ప్రతి సంవత్సరం మనం చూసి ఉంటాం. ఇవి కేవలం వర్షాకాలం ఆరుద్ర కార్తెలో మాత్రమే కనిపిస్తాయి.. కనుకనే వీటికి ఆ పేరు వచ్చిందని రైతులు అంటుంటారు. ఇవి పంటపొలాలకు మంచి చేస్తాయి కనుకనే వీటిని రైతులకు "మిత్ర పురుగులు"రైతు నేస్తాలు, అని పిలుస్తారు. వీటి వల్ల పంటపొలాల్లో భూసారం పెరిగి, సారవంతగా తయారవుతాయని వ్యవసాయాధికారులు అంటున్నారు. ఇవి ఈ మధ్య రసాయనిక మందుల పిచికారీ వల్ల, పంటపొలాల్లో ఎక్కువగా కనిపించడం లేదు. ఆరుద్ర కార్తెలో రైతులు ఈ పురుగులను చూడడం శుభసూచకంగా భావిస్తారు. అలాగే ఎక్కువ మొత్తంలో కనిపిస్తే ఆ యేడు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని రైతుల నమ్మకం. వీటిని ఆరుద్ర పురుగులు అనే కాకుండా కుంకుమ పువ్వు పురుగులని, ఇంగ్లీష్ లో నైతే రెడ్ వెల్ వెట్ మైట్స్, లేదా రెయిన్ బగ్స్ అని పిలుస్తారు.ఈ పురుగులు భూమిలో సుమారు 40 అడుగుల లోతులో నివసిస్తాయట. వీటి నుండి తీసిన నూనె పక్షవాతం నయం చేసే మందుల కోసం వాడుతారట. ఇవి ఎర్రని రంగులో ఉండి తాకితే మెత్తగా ముడుచుకుంటాయి. వీటిని పిల్లలు చేతుల్లో వేసుకుని ఆటలాడటం మనం చూసిందే.

కారు రివర్స్ తీస్తూ అదుపుతప్పి ఒకరు మృతి



నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

కారును రివర్స్ తీస్తూ అదుపుతప్పి పడిన ఘటనలో ఒకరు మృతిచెందారు. ఎస్ఐ వినయ్ వివరాల ప్రకారం.. వేల్పూర్ మండలంలోని పడిగల్ గ్రామానికి చెందిన గాయిదపల్లి రమేష్ (55) పోచంపల్లి శివారులో తన పొలం దగ్గరలోని బండరాయి వాగు మత్తడిలో మోటర్‌ని దించి వరద కెనాల్‌పై కారును కట్టపై రివర్స్ తీస్తున్నాడు. ఈక్రమంలో మత్తడి నీళ్లల్లో పడి కారుతో పాటు మునిగి పోయాడు. స్థానికులు 100కు డయల్ చేయగా పోలీసులు ఫైర్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. చేపలు పట్టే వ్యక్తులు అశోక్, ఠాకూర్ కిషన్ సహాయం తో కార్ ను బయటకు వెలికితీసి చూడగా రమేశ్ చనిపోయి ఉన్నట్టు తెలిపారు. ఆయన భార్య యమున పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర అటవీశాఖ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జిల్లా కమిటీనీ ఎన్నుకున్నట్లు అధ్యక్షురాలుగా ఎన్నికైన మహ్మది సుల్తానా తెలిపారు. కామారెడ్డి జిల్లా అటవీ కార్యాలయ సమావేశ మందిరంలో ఆదివారం ఏర్పాటు చేసిన జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో 19వ విడత ఎన్నికలను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలిగా మహ్మది సుల్తానా, ఉపాధ్యక్షులుగా ఎస్.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీగా ఎం.రాజ్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ బాబా, జాయింట్ సెక్రటరీగా బి.భూపతి, ట్రెజరర్‌గా రామచందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్రబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మేకల మందపై తోడేల్లు దాడి

- ఎనిమిది మేకలు మత్యువాత

నవతెలంగాణ-జుక్కల్

మేకల మందపై తోడేల్లు దాడిచేసిన ఘటన మండలంలోని సావర్‌గావ్‌లో చోటుచేసుకుంది. బాధితుడి వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నామ్‌దేవ్ రోజువారీగా సోమవారం ఉదయం తన మేకలను మేపేందుకు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాడు. ఆకస్మాత్తుగా తోడేళ్ల మంద మేకల మందపై దాడీచేయడంతో 8 మేకలు మృత్యువాతపడ్డాయి. మృతిచెందిన ఒక్కో మేక విలువ సుమారు రూ.25వేలు ఉంటుంది. ఏండ్లుగా పెంచుకున్న మేకలు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.



మృతి చెందిన మేకలు

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతోంది
- సమస్యలు లేవనెత్తిన సభ్యులు
- సాదాసీదాగా చివరి మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని, అలాగే గాలివానకు కూడా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతోందని సభ్యులు సభాదృష్టికి తీసుకొచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టేకులపల్లి వినీత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి జెడ్పీటీసీ సభ్యుడు మనోహర్ రెడ్డి, ఎంపీటీసీలతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. సభ ప్రారంభం కాగానే వ్యవసాయ శాఖపై ఏవో విజయశేఖర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలానికి సంబంధించి ఎరువులన్నీ రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కొత్తగా రైతునేస్తం పేరుతో మండల కేంద్రంలో గల రైతు వేదికలో త్వరలో వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభం కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాండూర్ ఎంపిటిసి రాజదాసు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ఉండాలంటే స్పేర్ మోటార్స్ అన్ని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ఎవరికి ఎప్పుడు అవసరం పడుతుందో వారికి సప్లయ్ చేయాలని ఆయన వారిని ఆదేశించారు. గ్రామాలలో విద్యుత్ సరఫరాలో గాలివాన రావడంతో అంతరాయం ఏర్పడుతుందని సభలో పలువురు లైన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ దృష్టికి తేవడంతో అంతరాయం లేకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు. యధావిధిగా పలు శాఖల అధికారులు వారివారి ఎజెండాను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఏడిఏ వీరస్వామి, ఏవో విజయ శేఖర్, ఐకెపి ఎపిఎం జగదీష్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధులకు సన్మానం..

మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం చిట్టచివరి కావడంతో సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులను మండల పరిషత్ కార్యాలయం తరఫున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టేకులపల్లి వినీత దుర్గారెడ్డి, జెడ్పీటిసి సభ్యుడు మనోహర్‌రెడ్డితో పాటు ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోతే శ్రీనివాస్, గుర్రాల సుశీల, విమలవ్వ, సుజాత, రాజదాస్‌ను మండల పరిషత్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న పలువురు



ప్రజాప్రతినిధులను సన్మానించిన పలువురు

నేడు ఎడపల్లి రైతు వేదికలో రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్

- మండల వ్యవసాయాధికారి సిద్ధిరామేశ్వరరావు వెల్లడి

నవతెలంగాణ-ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు ఎడపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. రైతు భరోసాపై ఆ రైతుల సూచనలు, సలహాలను తీసుకుంటారని తెలిపారు. మండలంలోని రైతులందరూ అధిక సంఖ్యలో హాజరై రైతుభరోసాకు సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తెలుపాలని రైతులను కోరారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోధన్

వికలాంగుల పింఛన్‌లను పెంచాలని డిమాండ్‌తో జూన్ 25న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు రూ.4000 నుంచి 6000, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, బీడి కార్మికులకు 2000 నుంచి 4000 పింఛన్ పెంచాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన డిసెంబర్ నుంచే పెంచిన పింఛన్‌లను మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డిమాండ్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడిచినా పెంచుతానన్న పింఛన్ ఎందుకు పెంచుతలేరో చెప్పాలని మందక్రిష్ణ మాదిగ ఒక్కరే డిమాండ్ చేశారని గుర్తు చేశారు. జూన్ 25 చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నర్సరీలో మొక్కలను కాపాడాలి

- ఎంపీడీఓ వెంకటేశ్వర్లు



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వర్ని

నర్సరీలో మొక్కలను కాపాడాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని అంతపూర్ తండా, పొట్టిగుట్ట తండాలను ఎంపీడీఓ వెంకటేశ్వర్లు సందర్శించి నర్సరీలను, అమ్మ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేశారు. నర్సరీ మొక్కలకు నీరు అందించి రక్షించాలన్నారు. నీటి సౌకర్యం దూరంగా ఉంటే పంచాయతీ ట్యాంకుల ద్వారా నీరుపోయాలని సూచించారు. నర్సరీలో మొక్కల సంఖ్యను పంచాయతీ సెక్రటరీలను అడిగి తెలుసుకొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలలో వసతులు నిర్మాణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నీటి వసతి, మరుగుదొడ్ల వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని విదాలా వసతులున్నందున విద్యార్థుల సంఖ్య కూడా పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వినోద్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- సీడీపీఓ జానకి



ప్రియదర్శిని బుక్‌లెట్‌ను విడుదల చేసిన సీడీపీఓ జానకి

నవతెలంగాణ-బోధన్

మహిళ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ జానకి అన్నారు. సోమవారం శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు అందిస్తున్న ఈ శిక్షణలో ప్రతి అంగన్వాడీ టీచర్ పాల్గొనాలని సూచించారు. బోధన్ ప్రాజెక్టు పరిధిలో గల 331 అంగన్వాడీ కేంద్రాల్లో 9 బ్యాచ్‌లుగా ఏర్పాటు చేసి 3 రోజులు పూర్వ ప్రాథమిక విద్యా విధానంపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా లెసన్ ప్లాన్ హ్యాండ్ బుక్, ప్రియదర్శిని బుక్ అంగన్వాడీ టీచర్లకు ఇవ్వనున్నట్టు వివరించారు. దీన్ని అనుసరించి విద్యార్థులకు ఆటపాటలతో విద్య నేర్పించాలని సూచించారు. 3-6 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు వయసు ఆధారంగా శిక్షణ ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేష్ జాదవ్, సూపర్‌వైజర్లు రాధిక, ఆసియా, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా సౌకర్యం

- ఐకేపీ ఏపీఎం వినోద్ కుమార్

నవతెలంగాణ-బోధన్

మహిళ సంఘాల సభ్యులు ప్రమాదంలో మృతిన చెందిన వారికి ప్రభుత్వం రూ.10లక్షల బీమా అందించే సౌకర్యం కల్పించిందని బోధన్ ఐకేపీ ఏపీఎం వినోద్ కుమార్ అన్నారు. బోధన్ పట్టణంలో సోమవారం మండల మహిళ సమాఖ్య-1 సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలకు రాబోయే 5 సంవత్సరాలలో లక్ష కోట్ల రూపాయలు మంజూరు చేసి మహిళలను లక్షాధికారులు చేయడానికి సంకల్పించిందని అన్నారు. మహిళా శక్తి పథకంలో ప్రతి మహిళ సంఘాలలో సభ్యులుగా ఉండా లని, సంఘాలలో లేని వారిని కొత్త సంఘాలు ఏర్పాటు చేసి సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. బోధన్ మండలానికి 3 కుట్టు మిషన్ కేంద్రాలు, మీసేవ కేంద్రాలు, మహిళా క్యాంటిన్‌లు, సోలార్ యూనిట్‌లు, కొత్త షాప్‌లు, గేదెలు, కోళ్ళ పెంపకం లాంటివి ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. 2024-25 సంవత్సరానికి బ్యాంక్ లింకేజీ, 619 సంఘాలకు రూ.3865.43 లక్షల రూపాయలు మంజూరి అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు సాధించిన ప్రగతి 144 సంఘాలకు రూ.1296.90లక్షలు మంజూరి చేసిందని వివరించారు. మహిళా సంఘం సభ్యులకు లోన్ బీమా కింద ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి సంఘం సభ్యురాలు చనిపోతే సాధారణ మరణానికి రూ.2లక్షలు, యాక్సిడెంట్ మరణానికి 10లక్షలు చెల్లిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మహిళ సమాఖ్య అధ్యక్షురాలు పద్మావతి, ఖైరున్నీసా, కృష్ణ కుమారి, సీసీలు, ఎంఎస్ ఆపరేటర్, అకౌంటెంట్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐకేపీ ఏపీఎం వినోద్‌కుమార్

మాటతప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

- టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలు చేసేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం భిక్కనూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రైతులకు రెండులక్షల రుణమాఫీ ఒకేసారి చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిన సందర్భంగా టపాసులు కాల్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కామారెడ్డి నియోజకవర్గంలో అకాల వర్షం కారణంగా పంట నష్టం జరిగితే షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో తక్షణ సహాయం కింద రైతులకు నష్టపరిహారం అందించినట్టు తెలిపారు. 6 గ్యారంటీ పథకాలలో ఇప్పటికే 5గ్యారంటీ పథకాలను అమలు చేశామని వివరించారు. రానున్న రోజుల్లో ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిష్టాగౌడ్, సీనియర్ నాయకులు లింబాద్రి, మైపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బాగారెడ్డి, సూర్యకాంతం, రాములు, మాధవరెడ్డి, అంజనేయులు, సురేష్, బైండ్ల సుదర్శన్, దశరథం, రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి

స్వాగత తోరణ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో స్వాగత తోరణానికి టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో షబ్బీర్ అలీ గ్రామంలోని ప్రజలు నివసించి ఉండడానికి ఉచితంగా స్థలాలు పంపిణీ చేశారని, అనంతరం స్థలాన్ని పొందినవారు ఇంటిని నిర్మించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం కాలనీవాసుల కోరిక మేరకు కాలనీకి షబ్బీర్ అలీ కాలనీ పెట్టడం జరిగిందని అలాగే ప్రజలందరూ కలిసి షబ్బీర్ అలీ కాలనీ స్వాగత తోరణం ఏర్పాటు చేయడానికి భూమిపూజ చేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాగారెడ్డి, మాజీ సర్పంచ్ స్వామి, చందు, సంజీవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కుప్రియాల్ గ్రామంలో సోమవారం అంగన్వాడీ నూతన భవనాన్ని ఎంపీపీ గైని అనుసూయ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంత మంచి భవనంతో పాటు విశాలమైన ఆట స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాధారి శ్రీనివాస్‌రెడ్డి, కమిలి నర్సింలు, ఎంపీటీసీ ఏలేటి స్వరూప, అంగన్వాడీ టీచర్ల మండలాధ్యక్షురాలు సునంద, వివిధ గ్రామాల అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ప్రతి నెలా వేతనాలు సక్రమంగా అందించాలి

- యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్పన, సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు సురేష్ గొండ

నవతెలంగాణ-పిట్లం

అంగన్వాడి టీచర్లు, హెల్పర్లకు మే నెల సంబంధించిన వేతనాలు విడుదల చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్పన, సీఐటీయూ గౌరవ అధ్యక్షులు సురేష్ గొండ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అద్దె భవనాలలో కొనసాగుతున్న అంగన్వాడీ పాఠశాలల పెండింగ్ హౌస్ రెంట్, సంవత్సరం నుంచి అందజేయని రిజిస్టర్లను ప్రింట్ చేసి అందించాలని డిమాండ్ చేశారు. 2021 సెప్టెంబర్ నుంచి ఈవెంట్స్ బిల్లులు, బిఎల్‌ఓలుగా పనిచేసిన బిల్లులు వెంటనే అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు సరిగా రావటం లేదని, గ్యాస్, కూరగాయల బిల్లులు సకాలంలో అందడం లేనందున ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు అందిస్తూ, పైన తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

రంగ చెరువు పనులు పరిశీలన

నవతెలంగాణ-రామారెడ్డి

రంగ చెరువు అలుగు మరమ్మతులను జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని రంగ చెరువు గత సంవత్సరం అలుగు తెగిపోవడంతో, ఇరిగేషన్ అధికారులు మరమ్మతు కోసం రూ.4లక్షలు విడుదల చేయడంతో, మరమ్మతు పనులను చేపట్టామని, పనులు త్వరగా పూర్తిచేయాలని సదర్ కాంట్రాక్టర్‌కు సూచించారు. నీరు నిల్వ ఉంటే, పంట పొలాలకు నీటి సౌకర్యం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిరెడ్డి మహేందర్‌రెడ్డి, రెడ్డి నాయక్, బండి పోచయ్య, నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిపేట నర్సింలు, నారెడ్డి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న నారెడ్డి మోహన్‌రెడ్డి

సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలం లింగంపల్లి(ఖుర్దు) గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటానికి సోమవారం కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఒకే దఫా 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతులు జేజేలు పలుకుతున్నారని, వ్యవసాయం దండగ కాదు పండుగ అనే విధంగా సీఎం కృషి చేశారన్నారు. రైతులు అభివృద్ధి చెందేవిధంగా ఈ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని వివరించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల పక్షాన సీఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్, సెక్రెటరీ అంజయ్య, యూత్ ఉపాధ్యక్షులు సతీష్, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, కొత్త పోచయ్య, భానుచందర్‌గౌడ్, గాలేం నాని, అంజయ్య, సాయిలు, అనుమల సురేందర్, బాలరాజుగౌడ్, కొల రాజులు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కావేరి, రూప దోమకొండ పట్టణానికి చెందిన నవీన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్థాయి కరాటే పోటీలలో ఉత్తీర్ణులై బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు, అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు గఫూర్ శిక్ష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-కామారెడ్డి

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఈనెల 25వ తేదీ మంగళవారం బిబిపేట్ మండల కేంద్రంలోని వాసవీక్లబ్‌లో ఉదయం 10 గంటల నుండి 60 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా నిర్వహించనున్నట్టు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ అంకన్నగారి నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీజీ, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అవసరం ఉన్నవారికి మందులూ అందజేయనున్నట్టు తెలిపారు. వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కౌలు రైతు మృతి


బాలాజీ మృతదేహం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ శివారులో పొలానికి వెళ్లిన రైతు ప్రమాదవశాత్తు మృతిచెందాడు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలాబత్‌పూర్ గ్రామానికి చెందిన దండల్ వార్ బాలాజీ (37) అంకాపూర్ గ్రామంలో ఉంటున్నాడు. ఆదివారం మధ్యాహ్నం మండలంలోని అర్గుల్ శివారులో తాను కౌలు చేస్తున్న పొలానికి వెళ్లి తిరిగి రాలేదు. ఆయన తమ్ముడు ప్రకాష్ పొలం వద్ద వెతకగా రాత్రి 8గంటలకు చనిపోయి ఉన్నాడు. మృతుని భార్య దండాల్ వార్ శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

పోడు సాగుకు అనుమతి ఇవ్వాలని ప్రజావాణిలో వినతి

నవతెలంగాణ - భీంగల్ రూరల్

పోడు వ్యవసాయానికి అనుమతి ఇవ్వాలని మండలంలోని కుప్కాల్ గ్రామానికి చెందిన మూడ్ దేవ్ సింగ్ సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. 20 ఏళ్లుగా తాము చెరువు పక్కన గల అటవీ భూమి చదును చేసుకుని వ్యవసాయం చేస్తున్నామని అన్నారు. కానీ అటవీ శాఖ అధికారులు వచ్చిన ప్రతిసారి మామూళ్లు ఇచ్చిన మళ్ళీ మళ్ళీ అడుగుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తూ వ్యవసాయానికి ఆటంకం కలిగించే విధంగా చేస్తున్నారని వాపోయారు. మామూలు ఇచ్చిన వాళ్లకు బోర్ వేయడానికి పర్మిషన్, కొత్తగా చదును చేసుకోవడానికి పర్మిషన్ ఇస్తున్నారని అన్నారు. అటవీ అధికారుల ఇబ్బందుల వల్ల మా సోదరుడు కొద్ది కాలం క్రితం మానసిక క్షోభతో మరణించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తమ వ్యవసాయ భూమికి అనుమతించి తమకు న్యాయం చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ కు విన్నవించారు.

న్యాయశాస్త్ర పట్టభద్రులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

2024-25 సం. గాను షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా న్యాయశాస్త్ర పట్టభద్రుల నుంచి న్యాయ పరిపాలనలో ఉచిత శిక్షణ పొందుటకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ అభివృద్ధి అధికారి శశికళ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. అభ్యర్థులు షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఉమ్మడి జిల్లా (నిజామాబాద్, కామారెడ్డి) వారై సీట్లు మంజూరైనవారు బార్ కౌన్సిల్‌లో రిజిస్టర్ అయి ఉండాలని తెలిపారు. అభ్యర్థి తండ్రి, సంరక్షకుని సంవత్సర ఆదాయం రూ.2లక్షలకు మించరాదని, శిక్షణ (3) సంవత్సరాల కాలంలో అభ్యర్థికి నెలకు రూ.3000 చొప్పున స్టైపెండ్ చెల్లిస్తారని తెలిపారు. నమోదు రుసుమును రీఇంబర్స్‌మెంట్ పద్ధతిన రూ.50వేల కావలసిన పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలుకు నిభంధనలకు లోబడి చెల్లిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్తులు తమ దరఖాస్తులను వెబ్‌సైట్ http:// telanganaepass.cgg.gov.in లో నమోదు చేసుకొని, దరఖాస్తు ఫారాలను కొత్త కలెక్టరేట్ కార్యాలయంలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

4 స్కూల్ బస్సులు, 3 ప్రయివేట్ వాహనాలు సీజ్

నవతెలంగాణ-నందిపేట్


పోలీస్‌స్టేషన్‌కు తరలించిన స్కూల్‌బస్సులు

మండల కేంద్రంలో ఆర్టీఏ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు, ఫిట్‌నెస్ లేని నాలుగు ప్రైవేటు బస్సులు అక్షర పబ్లిక్, నియో లిటిల్ ఫ్లవర్, నవోదయ, కృష్ణవేణి స్కూల్ బస్సులతో పాటు మరో మూడు ప్రవేట్ వాహనాలను ఆర్టీఏ అధికారి వివేకానంద్ రెడ్డి సీజ్ చేశారు. స్కూల్ బస్ సీజ్ చెయ్యడంతో విద్యార్థులతో ఉన్న బస్సును పోలీస్ స్టేషన్ కు అధికారులు తరలించారు. పోలీస్ స్టేషన్ నుంచి వేరే వాహనం ద్వారా విద్యార్థులను పాఠశాలకు పంపించారు. ప్రైవేటు పాఠశాల బస్సులకు ముందే అన్ని ఫిట్ నెస్ పరీక్షలు చేసుకోవాలని చెప్పిన వారు పట్టించుకోకుండా పిల్లల జీవితాలతో చలగాటం ఆటడం సరికాదన్నారు. అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడపడం మంచిది కాదన్నారు. ఫిట్నెస్ లేని బస్సులను నడిపినట్లయితే పాఠశాల యాజమాన్యాలపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అన్ని ప్రవేట్ పాఠశాల బస్సులు ఫిట్నెస్ పరీక్షలు తప్పక చేసుకోవాలని ఆయన సూచించారు. తనిఖీలు చేయడంతో బడికి వెళ్లాల్సిన పిల్లలు పోలీస్ స్టేషన్ ఆవరణకు వెళ్లాల్సిన దుస్థితి పట్టింది. బడికి వెళ్లాల్సిన పిల్లలు బందిఖానాకు వెళ్లాల్సిన దుస్థితి ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా రవాణా శాఖ అధికారులు మరిన్ని దాడులు నిర్వహించి ప్రైవేటు పాఠశాలల యాజమాన్య నిర్లక్ష్యానికి కళ్లెం వేయాల్సిందేనని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

పనులు సకాలంలో పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- హైలెవెల్ బ్రిడ్జ్‌ల పరిశీలన


పనులు పరిశీలించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని హై లెవెల్ బ్రిడ్జ్‌లను రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సోమవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేసి సకాలంలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఇటీవల కాలంలో మరణించిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వెల్మ భాస్కర్ రెడ్డి, బాకారం రవి,ఉమ్మాజీ నరేష్, దేగాం సాయిలు, మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఫార్మసిటికల్ కెమిస్ట్రీ విభాగంలో బి.సిద్ధరామగౌడ్‌కు డాక్టరేట్ ప్రదానం


సిద్ధరామాగౌడ్‌ను సన్మానిస్తున్న ప్రొఫెసర్లు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ ఫార్మసిటికల్ కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థి బి సిద్ధ రామ గౌడ్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ పర్యవేక్షణలో " డిజైన్ ఆఫ్ నావెల్ ఇన్ ఎక్స్పెన్సివ్ మిక్సిడ్ మెటల్ ఆక్సిడ్ బేసిడ్ నాని స్ట్రలైన్ కాటలిస్టు ఫర్ ద సెలెక్టివ్ కాటా లైటిక్ ట్రాన్స్ఫరేషన్ అఫ్ ఆల్కహాల్ అండ్ అల్డి రైట్స్ టు ఫైన్ కెమికల్ " అనే అంశంపై పరిశోధన జరిపారు. సోమవారం జరిగిన బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్సర్నల్ ఎగ్జామినల్ ప్రొఫెసర్ రవీందర్ వడ్డె కాకతీయ యూనివర్సిటీ వరంగల్ నుండి హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథంపై విస్తృతమైన ప్రశ్నలు లేవనెత్తారు.పరిశోధకుడు అన్ని ప్రశ్నలకు ప్రయోగాత్మకమైన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చాడు. ఈ పరిశోధన ద్వారా ప్రధానంగా ఫార్మా కంపెనీలు అతి తక్కువ ఖర్చుతో మిశ్రమ లోహ ఆక్సైడ్‌ను వినియోగించి పార్మా - డ్రగ్స్‌ను ఏ విధంగా తయారు చేయాలో తెలిపారు. ఈ పరిశోధన ఫలాల వల్ల ప్రజలకు అతి తక్కువ ధరలకు వివిధ రుగ్మతలకు మందులను తయారు చేయవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు. ప్రొఫెసర్లు సంతృప్తి వ్యక్తం చేసి పీహెచ్డీ డిగ్రీ ప్రధానానికి ఆమోదం తెలిపారు. ఈ బహిరంగ మౌఖిక పరీక్షలో ఫార్మసిటికల్ కెమిస్ట్రీ అధిపతి డాక్టర్ వాసం చంద్రశేఖర్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్, సైన్స్ డీన్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి, కంట్రోలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.అరుణ, డాక్టర్ బోయపాటి శిరీష, డాక్టర్. సత్యనారాయణ రెడ్డి, కాంటాక్ట్ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి సిద్ధ రామ గౌడ్ మాట్లాడుతూ తన పరిశోధనకు సహకరించిన పాలమూరు యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. చంద్ర కిరణ్ కు, గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లేశంకు, పరిశోధనకు ప్రోత్సహించిన తన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎరువుల డబ్బులు కక్కించేదెప్పుడు?

రైతులు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి 4అప్పులపాలు కాకుండా రుణాలు అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘం ముఖ్య ఉద్దేశం.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏటా కోట్లాది రూపాయల లావాదేవీలు జరుపుతుంటాయి. లక్షల రూపాయల ఎరువుల వ్యాపారం చేస్తుంటాయి. ధాన్యం కొనుగోళ్లు చేసి రైతులకు సొమ్ము జమ చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కలన్నింటిని సంబంధిత సిబ్బంది ఆడిట్ చేయాల్సి ఉంటుంది.

- రూ.70 లక్షల ఎరువుల మాయమైనా చర్యలు లేవు
- నామమాత్రపు తనిఖీలు
- సుతిలీల ఖర్చు రూ.10 లక్షలు
- గోదాం నిర్మించకుండా రూ.34లక్షలు ఖర్చు
- అనామతుగా డైరెక్టర్లు, నాయకులకు ఇచ్చినవి కలిపి సుమారు రూ.2కోట్లు స్వాహా!

నవతెలంగాణ-మాక్లూర్

మాక్లూర్ సహకార సంఘం జిల్లాలోనే అతి పెద్ద సొసైటీ. సుమారు 26 గ్రామాల రైతులు సభ్యులుగా గల సొసైటీలో 5 వేల మందికి సభ్యత్వం ఉంది. గత కొన్ని రోజులుగా సిబ్బంది, డైరెక్టర్లు అవినీతికి పాల్పడుతున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, అధికారులు, ప్రజా ప్రతినిధులు నిధుల దుర్వినియోగానికి పాల్పడుతూ జిల్లాలోనే అవినీతిలో నంబర్ వన్‌గా మార్చారు. సొసైటీ లో అవినీతి కొంభకోణాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. అనుమతులు లేకుండా ఇష్టారీతిన గోదాముల నిర్మాణాలు, అనామత్ ఖాతాల పేరిట కోట్లలో కుంభకోణాలు వెలుగు చూశాయి. కొత్తగా ఎరువుల అమ్మకాల్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు. మాక్లూర్ సొసైటీ పరిధిలో గుత్ప, డీకంపల్లి, మాక్లూర్, కల్లెడి, గొట్టుముక్కల, చిక్లి కేంద్రాల్లో ఎరువుల విక్రయాలు జరుపుతుంటారు.

గుత్పలో 28.34 లక్షలు, మాక్లూర్ 16.17 లక్షలు, కల్లెడిలో 11.50 లక్షలు, డీకంపల్లిలో 4.16 లక్షలు, గొట్టుముక్కలలో 3.06 లక్షలు, చిక్లి లో 7.27 లక్షలు దుర్వినియోగానికి పాల్పడ్డారని అధికారులు అడిట్‌లో తేల్చారు. ఆరు కేంద్రాలలో రూ. 70 లక్షలకు పైగా అవినీతి కుంభకోణం జరిగిందని తేలింది. ఈ ఎరువుల డబ్బును నిర్ణీత గడువులో చెల్లిస్తామని పాలక వర్గానికి చెప్పిన ఇంత వరకు చెల్లించక పోవడం గమనార్హం. గోదాం నిర్మించకుండానే గోదాం నిర్మాణ ఖర్చులు, డైరెక్టర్లు, ఇతర నాయకులకు ఇచ్చినవి సుమారు రూ. రెండు కోట్లు స్వాహా చేశారని రైతులు అంటున్నారు. ఇంత అవినీతి జరిగిన అధికారులు చూసి చుడనట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవినీతిలో కురుకుపోయిన సొసైటీని గాడిలో పెట్టాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కమిషన్లు మాయం..

వరి ధాన్యం కొనుగోలు సమయంలో లక్షల్లో లాభాలు వచ్చిన అవి ఎక్కడికి పోతున్నాయి తెలియదు. రైతులకు తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశంలో చదివి వినిపిస్తారు తప్ప వచ్చిన లాభాల్లో రైతులకు ఇవ్వరు. సిబ్బంది, పాలక వర్గం మధ్యనే ఉంటుంది.

సుతిలీల కోసం రూ.10 లక్షలు ఖర్చు..

2023-24 సంవత్సరానికి ధాన్యం కొనుగోలు విషయంలో సుతిలీల కోసం సొసైటీ అధ్వర్యంలో సుమారు రూ. 10.50 లక్షలు ఖర్చు అయినట్లు అధికారులకు లెక్కలు చూపిస్తున్నారు.


సొసైటీ కార్యాలయం

గోదాం నిర్మించకుండానే డబ్బులు స్వాహా...

మండలంలోని బొకంపల్లి, మాదాపూర్ గోదాంల నిర్మాణాలు చేపట్టకుండానే వాటి నిర్మాణ డబ్బులు సుమారు రూ. 34 లక్షలు ఖర్చు చేసినట్లు అధికారులకు లెక్కలు చూపించి స్వాహా చేస్తున్నారు.

ఈ విధంగా ఎరువుల డబ్బులు సుమారు రూ. 70 లక్షలు, గోదాం నిర్మాణ డబ్బులు, అనమతుగా డైరెక్టర్లు, ఇతర నాయకులకు ఇచ్చినవి మొత్తం సుమారు రూ. రెండు కోట్లు స్వాహా చేసినట్లు సమాచారం. దీనిపై పరిశీలించడానికి వచ్చిన అధికారులు సైతం ఆచర్య పోతున్నట్లు తెలిసింది. ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు స్పందించి విండో సిబ్బంది, అధికారులను ప్రక్షాళన చేయాల్సిందిగా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అవినీతిపై ఆరా..

మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అవినీతిపై అధికారులు సోమవారం ఆరా తీశారు. సొసైటీలో అవినీతి ఏవిధంగా జరిగింది.. ఖర్చులు ఎలా పెట్టారు.. సొసైటీ డబ్బులు ఎవ్వరూ ఎంత తీసుకున్నారనే దానిపై బాల్కొండ క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రామవతి కొత్తూరు పరిశీలించారు. పలు రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇంచార్జి చైర్మన్ బి. అశోక్, డైరెక్టర్లు, సిఇఓ విష్ణు వర్ధన్, సంతోష్ పాల్గొన్నారు.


విచారణ చేపడుతున్న అధికారులు

డివి కృష్ణ స్థూపావిష్కరణను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ బాల్కొండ


బాల్కొండ: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

అమరుడు కామ్రేడ్ డీవీ కృష్ణ స్మారక స్థూపావిష్కరణను, వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నాయకులు కోరారు. నిజామబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ ఆఫీస్ కోటగల్లీలో సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ డివి కృష్ణ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యునిగా, రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా సుదీర్ఘకాలం పనిచేశారని తెలిపారు. ఐఎఫ్‌టియు ఆలిండియా ప్రధాన కార్యదర్శిగా, బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారన్నారు. విప్లవోద్యమం నిర్మించటానికి చివరిదాకా కామ్రేడ్ డి.వి కృష్ణ చేసిన కృషికి గుర్తుగా ఆయన స్మారక స్థూపాన్ని నిర్మించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే.జీ రాంచందర్, కే.రమ, వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుండి ముఖ్య నాయకులు వస్తున్నారన్నారు. జిల్లాలోని కార్మికులు, కర్షకులు, విప్లవ అభిమానులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, సహాయ కార్యదర్శి సాయగౌడ్,నాయకులు గంగాధర్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిబాబా, పిడిఎస్యు నగర అధ్యక్షులు ఎస్కే అషఉర్ లు పాల్గొన్నారు.

బాల్కొండ:తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కామ్రేడ్ డివి కృష్ణారెడ్డి విగ్రహ స్తూపవిష్కరణ ఈనెల 26న నిర్వహించనున్నట్టు రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న సోమవారం తెలిపారు. డివి కృష్ణారెడ్డి బీడీ కార్మికులు, కుల మతాలకు వ్యతిరేకంగా పోరాటం నడిపి జీతాలు, కూలీలకు కూలి పెంచాలని ప్రజల కోసం పోరాటాలు చేశారన్నారు. జిల్లాలోని కార్మికులు, ప్రజలు హాజరై విజయవంతం చెయ్యాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం ముత్తన్న, జిల్లా నాయకులు ఎండి నజీర్, తూర్పాటి శ్రీనివాస్, నాయకులు విజయ్, రాజేశ్వర్, రాజ్ కుమార్, ప్రకాష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

- క్రిభ్కో ఎరువుల సంస్థ ఏరియా మేనేజర్ శ్రీనివాస్ రావు



మాట్లాడుతున్న మేనేజర్ శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రైతులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని క్రిభ్కో ఎరువుల సంస్థ ఏరియా మేనేజర్ శ్రీనివాస రావు అన్నారు. సోమవారం మండలంలోని ఉప్లూర్ రైతు వేదిక వద్ద క్రిభ్కో ఎరువుల సంస్థ ఏరియా మేనేజర్ శ్రీనివాస రావు, జిల్లా సేల్స్ అధికారి లక్ష్మీ నారాయణ రెడ్డి రైతులకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ భూసార పరీక్షల కొరకు మట్టి నమూనా సేకరణ విధానం గురించి వివరించారు. అనంతరం సామాజిక సేవలు, పరిశుభ్రత పరిరక్షణకు రైతులకు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. క్రిభ్కో కంపెనీ తరపున శానిటేషన్ కాంపెయిన్‌లో భాగంగా గ్రామ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల కొరకు డస్ట్ బిన్‌లు, బ్లీచింగ్ పౌడర్ అందించారు. సింగిల్ విండో గోదాం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా క్రిబ్ కో కంపెనీ ప్రతినిధులకు కమ్మర్‌పల్లి సహకార సంఘం తరపున చైర్మన్ రేగుంట దేవేందర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు రేగుంట దేవేందర్, ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, విండో పరిధిలోని డైరెక్టర్లు, విండో కార్యదర్శి శంకర్, సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

మహిళా శక్తి కార్యక్రమాలను సభ్యులకు తెలపాలి

ఏపిఎం రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాలు ప్రతి సభ్యురాలికి తెలియజేయాలని ఐకెపి ఏపిఎం రవీందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండలంలోని వీవోఏలతో ఏపీఎం రవీందర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్యాంకు లింకేజీ, ఇన్సూరెన్స్ లోన్, బీమా, ఇనిస్టిట్యూషన్ బిల్డింగ్ శాషనాత్మక బాధ్యతలు, న్యూ ఎంటర్‌ప్రైజెస్, స్కూల్ యూనిఫాంలు, అమ్మ ఆదర్శ కమిటీ, గ్రామ సంఘాల పుస్తక నిర్వహణ, లోకోస్, కొత్త సంఘాల ఏర్పాటు, చిన్న సంఘాలు, గ్రామ సంఘాల ట్రాన్జక్షన్‌లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ లోకోస్‌లో బిలో 10 మెంబర్స్ ఉంటే వెంటనే సభ్యులను చేర్చాలని తెలిపారు. జూలై 31 నాటికి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. న్యూ ఎంటర్ప్రైజెస్ ప్రతి గ్రామ సంఘానికి 16 గ్రౌండ్ చేయాలని తెలిపారు. ఈవెంట్ మేనేజ్మెంట్ ట్రెనింగ్ కొరకు సభ్యులను గుర్తించాలని, ఫ్లవర్ డెకరేషన్, ఫోటో వీడియోగ్రఫీ, టెంట్ హౌస్ డీజే క్యాటరింగ్, మెహిందీ బ్యూటీషియన్ ఆసక్తి ఉన్న వారని గుర్తించాలని అన్నారు. ఈనెల 27న వీరికి ట్రెనింగ్ ఉంటుందని తెలిపారు. పౌల్ట్రీ మదర్ యూనిట్, బ్యాక్ యాడు పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఫ్లోర్ మిల్, ఆయిల్ మిల్లు లాంటి వాటికి మహిళా శక్తిలో భాగంగా మహిళలందరికీ ప్రయోజనం కల్పిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఒ ఆడిటర్ జనార్ధన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మండలంలోని అన్ని గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.

విద్యుత్, ఉచిత సిలిండర్ అప్డేట్ కోసం దరఖాస్తులు అందజేత

నవతెలంగాణ-మోపాల్

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం 6 గ్యారంటీలో భాగమైన విద్యుత్, ఉచిత సిలిండర్ అప్డేట్ చేయడానికి వివిధ గ్రామాల నుంచి లబ్దిదారులు వచ్చారు. ప్రజలకు అప్లికేషన్ ఫారాన్ని కార్యాలయంలో అందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతు ప్రభుత్వం


ఈ భీంగల్ : చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నందిపేట్/భీంగల్/భీంగల్‌రూరల్

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మందమైపాల్ మాట్లాడుతూ.... ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన 100 రోజుల్లోనే గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దమ్మాయి శ్రీనివాస్ జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి గంగారెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బైండ్ల ప్రశాంత్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వై యస్ గంగాధర్, ఉమ్మేడ మాజీ ఎంపీటీసీ దూడ వెంకటేష్,మాజీ సొసైటీ చైర్మన్ మీసాల లక్ష్మీనారాయణ, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఏడ్డిగారి నిఖిల్, మైనార్టీ మండల అధ్యక్షులు యూసఫ్, మన్నే సాగర్, తదితరులు పాల్గొన్నారు.


నందిపేట్‌లో..

భీంగల్: ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పార్టీ మండల అధ్యక్షుడు స్వామి అన్నారు. సోమవారం భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, తెలంగాణ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సందర్భంగా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ, అసెంబ్లీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా వరంగల్ లో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ, చేయడం పట్ల రైతులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతని నిరూపణ అయిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తామని అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నరసయ్య, డిసిసి డెలిగెట్ కుంట రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంతరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు, కిసాన్ కేత అధ్యక్షుడు చిన్నారెడ్డి, యూత్ అధ్యక్షుడు నాగేంద్రబాబు, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ వాక మహేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లె లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షుడు బద్దె అవినాష్, శివ క్రాంతి, వెంకమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భీంగల్ రూరల్:కాంగ్రెస్ పార్టీ ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీని ప్రకటించిన నేపథ్యంలో మండలంలోని పల్లికొండ, రహత్ నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని తెలిపారు. కార్యక్రమంలో రవి, సంపత్, ప్రశాంత్, కృష్ణా, సేవాలాల్ నాయక్ రవి, నాయక్ శోభన్, నాయక్ మదన్, నాయక్ నారాయణ, మోహన్ రాజేందర్, నాయక్ రాములు, వెంకటేష్, రాజు, దివ్య, సుమలత, రామల్ మోహన్, విజేందర్, రాజు, కిసన్, గోపాల్ నాయక్, దేవుల నాయక్, కంటే నర్సయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | జూన్ 25, 2024 | www.navatelangana.com

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంసాగర్

ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని తుంకిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సుధాకర్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ (24) అనే యువకుడు హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజుల కిందటే స్వగ్రామానికి వచ్చాడు. అతనికి మూడు నెలల కిందటే వివాహం అయ్యింది. ఈ క్రమంలో కడుపునొప్పితో బాధ పడుతున్నాడు. ఆ బాధ భరించలేక ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి విటల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


జ్ఞానేశ్వర్ మృతదేహం

విద్యుత్ ప్రజావాణి

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో సోమవారం విద్యుత్ ఏఈ నర్సారెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుంచి 1వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు 'లో వోల్టెజ్ సమస్యపై" దరఖాస్తు చేసుకోగా వెంటనే పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలుంటే తెలియజేయాలని, ప్రజావాణిలోనే కాకుండా, ఎప్పుడైనా సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



విద్యుత్ ప్రజావాణిలో పాల్గొన్న పలువురు

తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి

- తొలిరోజు నామమాత్రంగానే ఫిర్యాదులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పలు మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు ప్రజావాణిని ప్రారంభించి తహసీల్దార్లతో పాటు ఇతర అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని బాధితులకు తెలిపారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమైనట్టు తహసిల్దార్ లక్ష్మణ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పోచారం గ్రామానికి సంబంధించి 268 సర్వే నెంబర్‌కు సంబంధించి, అదేవిధంగా మాల్‌తుమ్మెద గ్రామానికి చెందిన బైండ్ల గోపి, వడ్డేపల్లి లక్ష్మికి సంబంధించి పింఛన్ నిలిపివేయడంపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

దోమకొండ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ రేఖ ఆధ్వర్యంలో ప్రజావాణి ఫిర్యాదులను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసీల్దార్ రేఖ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేందర్, మండల అధికారులు పవన్ కుమార్, బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


లింగంపేట్: ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు


మద్నూర్ : ప్రజావాణి నిర్వహిస్తున్న అధికారులు

ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు..

లింగంపేట్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ నరేందర్ తెలిపారు. ఒకరు పింఛన్ కోసం, మరో మూడు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఏపీఎం శ్రీనివాస్, వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, ఆయా శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రజావాణికి దరఖాస్తులు నిల్..

పిట్లం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మొదటి రోజు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి దరఖాస్తులు రాలేవని తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల వినతులను పరిష్కరించడానికి మండలాల వారిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని నూతన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. బాధితులు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయాధికారి కిషన్, మండల విద్యాధికారి దేవిసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవళిక, ఐసిడిఎస్ పిట్లం సెక్టార్ సూపర్వైజర్ రేణుక, ఐకెపి ఏపీఎం శిరీష తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో వివిధ శాఖల ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు.

మద్నూర్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం తహసీల్దార్ ఎండి ముజీబ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపీవో, ఐసీడీఎస్ సూపర్ వైజర్, ఎంఈవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

26న పాత కలెక్టరేట్ ఎదుట ధర్నా

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్

నవతెలంగాణ-ఎడపల్లి

జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 3-8 నెలల వరకు బకాయి వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయకపోవడం పట్ల సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 26 జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మికులతో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాధర్నాకు కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

9మందిపై కుక్కల దాడి

నవతెలంగాణ-సదాశివనగర్

మండల కేంద్రంలో 9మందిపై కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటన సోమవారం చోటుచేసుకుది. వివరాలిలా ఉన్నాయి.. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నివాసముండే మహిళా డబ్ల్యూఏ ఏఎస్ఐ ప్రమీల సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తుంది. విధులు ముగించుకుని నిజామాబాద్ వెళ్లేందుకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని బస్‌స్టాప్ వద్ద వేచి ఉంది. ఈ క్రమంలో ఆమెపై కుక్కదాడి చేసింది. అలాగే మండల కేంద్రానికి చెందిన నాయిని చిన్న గంగయ్యతో పాటు మరో 7గురిపై కుక్కలు దాడి చేశాయి. గాయపడినవారిని ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


దాడిలో గాయపడ్డ వృద్ధుడు

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు మండలంలోని పెంటఖుర్దు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగ శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మరోసారి నిరూపించిందని అన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుండటం గర్వించదగ్గ విషయమని అన్నారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్న ధరణి సమస్యలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కలెక్టర్‌తో సమీక్షలు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రమేష్, గణపతిరెడ్డి, చీల శంకర్, సుదర్శం రైతులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ వరకు కాచిగూడ రైలు నడపాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నవతెలంగాణ-బోధన్

గతంలో బోధన్ వరకు నడిచిన కాచిగూడ రైలును అధికారులు నిలిపివేశారని దానిని పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం విద్యార్థి సంఘం నాయకులు బోధన్ రైల్వే స్టేషన్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నాయకులు బోధన్ వరకు రద్దయిన రైళ్లను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం ఆ విషయాన్ని లేవనెత్తడం లేదని అన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఉన్న రైలును రద్దు చేశారన్నారు. ఒకవేళ మహబూబ్‌నగర్ లైన్ బ్లాక్ ఐతే నిజామాబాద్ - కాచిగూడ రైలు బోధన్ నుంచి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రద్దు చేసిన 07275 బోధన్ - మహబూబ్‌నగర్ ప్యాసింజర్ రైలు, 07893 బోధన్ - కరీంనగర్ రైళ్లు రద్దు చేసి నెలలు గడుస్తుందని, కనుక తక్షణమే రద్దు చేసిన రైళ్లను ప్రారంభించాలని అన్నారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలుకు టికెట్లు జారీ చేయాలని అన్నారు. నిజామాబాద్ నుంచి నడిచే నిజామాబాద్-కాచిగూడ రైలును బోధన్ నుంచి రైళ్లు ప్రారంభించే వరకు బోధన్ నుంచి నడిపించాలని కోరారు. ఇప్పటికే రైల్వేశాఖ బోధన్ ప్రాంతంలోని రైల్వేస్టేషన్‌లు రద్దు చేస్తూ వస్తుందని, ఇప్పుడు ఉన్న రైళ్లని రద్దు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి రైల్వే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్, జునైద్ అహ్మద్ ఖలీల్, మోసిన్, రామచందర్, మనోహర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- లేదంటే సమ్మెకు వెళ్తాం
- సమ్మె నోటీస్ అందజేసిన మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు నేత కలీల్ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా డివిజన్ సిఐటియు నాయకుడు ఖలీల్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ కార్మికుల శ్రమను ప్రభుత్వం శ్రమదోపిడీ చేస్తుందని తెలిపారు. బాన్సువాడ మున్సిపాలిటీలో సుమారు 158 మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని, ఇందులో సుమారుగా 100 మందికి మాత్రమే పిఎఫ్ నంబర్ ఉందని, ఈ వందమందికి చెందిన ఒక సంవత్సరం పిఎఫ్ డబ్బులు మాత్రమే జమచేశారని తెలిపారు. మిగతా ఐదు సంవత్సరాల పిఎఫ్ డబ్బులు మున్సిపాలిటీ ఖాతాలోనే ఉన్నాయని చెప్పారు. ఐదు సంవత్సరాల నుంచి పీఎఫ్ చెల్లించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పిఎఫ్ డబ్బులను వెంటనే చెల్లించి కార్మికులకు ఆదుకోవాలని అన్నారు. మిగతా 58 మందికి పిఎఫ్ ఆన్‌లైన్ చేసి వారికి కూడా వచ్చేలా చూడాలన్నారు. కార్మికుల వేతనం నుంచి నెలకు సుమారు రూ.1200 కట్ చేస్తున్నారని, అలాగే మున్సిపల్ నుంచి వేసే వెయ్యి రూపాయలు కూడా మున్సిపాలిటీ వాళ్ళ దగ్గరే ఉన్నాయని తెలిపారు. అధికారులు చేస్తున్న తప్పుకు మున్సిపాలిటీ కార్మికులు ఎంతో నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలాగే 158 మంది కార్మికుల ఈఎస్ఐ కూడా చెల్లించలేదని తెలిపారు. అనేక సమస్యలతో మున్సిపల్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని సమస్యలు పరిష్కరించకుంటే 14 రోజుల తర్వాత సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపాలిటీ అధ్యక్షుడు బుజ్జి, సాయిలు, రాజు తదితరులు పాల్గొన్నారు.


సమ్మెనోటీస్‌ను అందజేస్తున్న మున్సిపల్ కార్మికులు

జిల్లా విద్యాశాఖ అధికారికి పండితుల సన్మానం

నవతెలంగాణ-కామారెడ్డి

గత 20 సంవత్సరాల పోరాట ఫలితంగా తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితుల పోస్టులు అప్‌గ్రేడ్ అయ్యి పదోన్నతులు పొందిన సందర్భంగా భాషా పండితులు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆర్‌యుపిపిటి కామారెడ్డి జిల్లా శాఖ పక్షాన జిల్లా విద్యాశాఖ అధికారి రాజును ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ఏసిజిఈ అధికారి బలరాం, కామారెడ్డి ఎంఈఓ ఎల్లయ్యను సన్మానించారు. కామారెడ్డిలో పదోన్నతుల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అహర్నిశలు కృషిచేసిన సిబ్బందికి సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌యుపిపిటి జిల్లా అధ్యక్షులు నార్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రమోషన్ పొందని వారికి కూడా జిల్లాలో పదోన్నతులు కల్పించి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గఫూర్ శిక్షక్, రాష్ట్ర కార్యదర్శి మంత్రి మధుసూదన్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆర్‌యుపిపిటి ప్రతినిధులు లాల్ సింగ్, సురేష్, వంశీధర్, బ్రహ్మచారి, లింగం, రమేష్, చైతన్య, హనుమంత్, ప్రసాద్ యాదవ్, చంద్రశేఖర్, రాజయ్య భాషా పండితులు పాల్గొన్నారు.


పండితులను సన్మానిస్తున్న పలువురు

సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఐ(ఎంఎల్) నాయకులు

నవతెలంగాణ-బోధన్

కామ్రేడ్ డివి కృష్ణ స్మారకస్తూపం ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్లను సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ ఆధ్వర్యంలో సాలూర మండలంలోని ఖాజాపూర్, తగ్గెల్లి, హున్స గ్రామాలలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మల్లేష్ మాట్లాడుతూ విప్లవోద్యమం పురోగతికి కొత్త ఎత్తుగడలు, పంథా, కార్యక్రమం అవసరమని మొక్కవోని దీక్షతో పార్టీ లోపల, బయట పోరాడి భారత విప్లవ పంథాకే మహా విప్లవ నేతగా డీవీ కృష్ణ నిలిచారని అన్నారు. 26న కామ్రేడ్ డీవీ.కృష్ణ రెండవ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో స్మారక స్థూపం విష్కరణతో పాటు రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నందున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఇర్షత్, సిపిఐఎంఎల్ ప్రజాపంథా బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, సహాయ కార్యదర్శి సుల్తాన్ సాయిలు బాబూమియా, సిహెచ్.గంగయ్య, రాజు, సంజీవ్, గంగారాం, నాగయ్య, నాగేష్, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

- ఆర్డీవోకు వినతి


ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న లబ్ధిదారులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం అమ్దాపూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు పంపిణీ చేయాలని అమ్దాపూర్ గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో ఆర్డీఓ కార్యాలయాధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి విట్టల్ మాట్లాడుతూ అమ్దాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా వాటిని ఇప్పటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయకపోవడంతో అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పిచ్చి మొక్కలు పెరిగి శిథిలావస్థకు చేరే దశలో ఇండ్లు ఉన్నాయని, కావున వాటని తక్షణమే లబ్ధిదారులకు అందించాలన్నారు. నిరుపేదలు ఇండ్లు కూలి శిథిలావస్థ ఇండ్లలో నివాసం ఉంటున్నారని, ఈ వర్షాకాలంలో వారు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందని కావున తక్షణమే అరులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరారు. వీటిని వెంటనే పంపిణీ చేయాలని లేని పక్షంలో వాటిని కబ్జా చేసుకుంటామని అధికారులకు వివరించారు.

ఎస్ఆర్‌కే జూనియర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

- అభినందించిన నోడల్ అధికారి

నవతెలంగాణ-కామారెడ్డి

ఎస్ఆర్‌కే జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినందుకు గానూ కామారెడ్డి జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం సోమవారం విద్యార్థులను అభినందించారు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో రాష్ట్రస్థాయిలో వి.ఇందువర్ష ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470/467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకును సాధించిందని, అలాగే కె.వి పూజ బైపీసీలో 440/436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించినట్టు తెలిపారు. అందుకుగానూ విద్యార్థులను కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాన్ని సాధించేందుకు అధ్యాపకుల, తల్లిదండ్రుల సహకారం తీసుకోవాలని గుర్తుచేశారు. అలాగే ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ అండ్ సీఈవో డాక్టర్ ఎం.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌కే డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ దత్తాత్రి, ఎస్ఆర్‌కే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, పిజి ప్రిన్సిపాల్ తిరుపతిరెడ్డి, డీన్ అకాడమిక్ నవీన్ కుమార్, అధ్యాపకులు కళాకృష్ణ, అజార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినంధిస్తున్న జూనియర్ కళాశాల సిబ్బంది

పోసానిపేట ఆలయానికి నగదు విరాళం


ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట రాజరాజేశ్వర గుడిగంటలు దేవస్థానంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ.1,11,111 విరాళాన్ని ఆలయ కమిటీకి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి మహిపాల్ రెడ్డి, పూజారి మురళి, లింగం, భాగయ్య, బండి శ్రీకాంత్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరి మృతి

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణం ఏకచక్రనగర్ కాలనీకి చెందిన రావుల రాములు తన పింఛన్ డబ్బులు తెచ్చుకోడానికి తన మోపెడ్‌పై తన భార్య మారమ్మ, కుమారుడు శాదుల్లా ముగ్గురు కలిసి కోటగిరి వెళ్తుండగా చెక్కిక్యాంప్ సమీపంలో ద్విచక్ర వాహనం ఢీకొని రాములు ఘటన స్థలంలోనే మృతిచెందినట్టు బోధన్ పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. చెక్కిక్యాంప్ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ మోపెడ్‌ను ఢీకొట్టాడని సీఐ తెలిపారు. ఘటనా స్థలంలోనే రాములు మృతిచెందగా, ఆయన భార్య, కుమారుడికి తీవ్రగాయాలయ్యాయని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

27న జాతీయ సమైక్యత యువ శిబిరం

నవతెలంగాణ-కామారెడ్డి

ఈ నెల 27 నుంచి 30 వరకు 4 రోజుల పాటు జాతీయ సమైక్యత యువ శిబిరం నిర్వహించనున్నట్టు యునైటెడ్ యూత్ ప్రాజెక్టు చైర్మన్ టి.వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ సమైక్య యువ శిబిరం మన కామారెడ్డిలో ఏర్పాటు చేయడం అనేది మనకెంతో గర్వకరమని పేర్కొన్నారు. ఈ జాతీయ సమైక్యత శిబిరంలో దేశంలోని 21 రాష్ట్రాల నుంచి యువతీ, యువకులు సుమారుగా 250 మందిపైగా ఈ క్యాంపులో పాల్గొననున్నట్టు వివరించారు.